

# నవభూమి

## ఆదిలాబాద్

### అనుబంధం

27 మే,2025 మంగళవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in

### మహనీయుల చరిత్రను

# భావితరాలకు అందించాలి



**ఆసిఫాబాద్, -నవభూమి:** మహనీయుల చరిత్రను, వారి త్యాగాలను భావితరాలకు అందించాల ని కలెక్టర్ వెంకటే ష్ దోత్రే సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను నిర్వహించారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు సీవన్, వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి కలెక్టర్ హాజరై భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం కృషి చేసిన దీనజన బాంధవుడు భాగ్య రెడ్డివర్మ అని అన్నారు. దళిత ఉద్యమ పితామహుడు, సంఘ సంస్క ర్త, దళిత వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ అని, సమాజంలో దళితుల చైతన్యం కోసం విశేష కృషిచేసిన మహనీయుడని అన్నారు. దేశాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ఉద్యమించిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాల యంలో భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాల లు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ అసలు పేరు మ్యాదరి భాగయ్య అని ఎన్నో పోరాటాల ఫలితంగా వర్మ అనే బిరుదు వచ్చిందని అన్నారు. సమాజంలో అందరు సమానమే అని, సమసమజాన నిర్మాణం కోసం పోరాటం చేశారని అన్నారు. అణగారిన, దళితుల అభివృద్ధికి విద్యా సంస్థలు నెలకొల్పి వారి జీవితాల్లో విద్యతో వెలుగులు నింపారని కొనియాడారు. జగన్ మిత్ర మండలిని స్థాపించి దళితుల చైతన్యం కోసం పాటు పడ్డారని అన్నారు. దేవదాసి, జోగిని వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపి వారి కోసం కృషి చేశారని అన్నారు. వారి జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు, డీపీవో ఏవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంటీవో ఆర్ఐ అంజ న్న, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, ఎస్సై లావణ్య, ఆర్ఎస్సై రాజేష్, స్పెషల్ పార్టీ సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.వాంకిడి: భాగ్యరెడ్డి వర్మను ఆదర్శంగా తీసుకొని ముం దుకు సాగాలని భారతీ య బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మౌల్కర్ అన్నారు. వాంకిడి మండల కేం ద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో భాగ్య రెడ్డివర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు శ్యాంరావు, రోషన్, లాహుజీ, బలవంత్, మహేష్, మారుతి, శివాజీ, సంతోష్, నూతన్, రమేష్, యోగు, అన్నారావు, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే అసమర్థతతోనే మంచిర్యాల

# వెనుకబాటు



**మంచిర్యాల-నవభూమి:** మంచిర్యాల అన్ని విధాలుగా వెనుకబాటుకు దివాకర్‌రావు అసమర్థత పాల నే అని ఆయన అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరం గా ఉందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలనలో చేతకాని దివాకర్ రావు అభివృద్ధిని ఓర్వలేక విమర్శించడం సరికాదన్నారు. మంచిర్యాలలో విద్యా, వైద్య సేవలు విస్తృత పరుస్తూ రహదారులు విస్తరింపచేస్తుంటే ఓర్వలేక విమర్శలు చే స్తున్నారని ధ్వజమెత్తారు. తన ఇంటి ముందు రైల్వే ఓ వర్‌బ్రిడ్జీ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగడం మాజీ ఎమ్మెల్యే సహించలేకపోతున్నారన్నారు. వేంపల్లిలో పరిశ్రమల ని లయం ఏర్పడడం ఆయనకు కంటగింపుగా ఉందన్నారు. ఐటీ పార్కును అడ్డగిస్తాననడం అభివృద్ధి నిరోధకమే అ న్నారు. ఐటీ పార్కు అయితే వందలాది మంది నిరుద్యో గులకు ఉపాధి కల్పిస్తుందని గుర్తు చేశారు. భూనిర్వాసి తులకు సంతోషకరమైన ప్యాకేజీ ఇస్తానని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే కుమారుడు విజిత్‌రావు గురించి ప్రజలకు తెలిస్తే నీ పరిస్థితి ఎలా ఉంటుందో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఎన్ని విమర్శలు చేసిన, ఎన్ని ఆరోప ణలు చేసిన మంచిర్యాలను విద్యా, వైద్యపరంగా అభివృద్ధి చేసి తీరుతానన్నారు. ఎల్లంపల్లి భూనిర్వాసితులకు ఎంత వరకు న్యాయం చేశావో బహిరంగంగా తెలుపాలని స వాల్ విసిరారు. తనపై చేసిన ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఇందిరమ్మ రాజ్యమేఅని ?ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నరేశ్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు తిరుపతి, తాజా మాజీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తడిసిన ధాన్యాన్ని

# కొనుగోలు చేస్తాం



2

## ఎన్టీపీపీ కొత్త యూనిట్‌కు రాజకీయ గ్రహణం



2

## రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని బీజేపీ నాయకుల నిరసన



**వేమనపల్లి, -నవభూమి:** నీల్వాయి గ్రామంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరు తూ ఆదివారం బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షు డు ఏట మధుకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హ యాంలో డబుల్ రోడ్డు మంజూరైనా అధికా రులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల నిర్మాణం పూర్తి కాలే దన్నారు. గతంలో బీజేపీ పార్టీ చేపట్టిన నిరసన వల్ల గుత్తేదారు కొత్తగూడెం నుంచి నీల్వాయి వర కు రోడ్డు వేశారన్నారు. నీల్వాయి గ్రామంలో డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉండగా సింగిల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని, ఇందు కోసం రోడ్డును తవ్వి ఎర్రమట్టి పోయడంతో వర్షాలకు రోడ్డంతా బు రదమయంగా మారి వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణం పూర్తి చే యాలని పేర్కొన్నారు. నాయకులు అజయ్‌కుమా ర్, చరణ్‌రాజ్, స్వామి, రమేష్‌గౌడ్, ప్రశాంత్, పోచయ్య, రవి పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**చెన్నూరు, -నవభూమి:** ఇటీవల మంచిర్యాల జిల్లాలో జ రిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో చెన్నూరులోని శార్వాణీ పాఠశాల విద్యార్థులు ఓవరాల్ చాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. ఏడుగురు విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొంది ఏడు బంగారు పతకాలు, మూడు సిల్వర్, ఒక కాంస్య పథకాలు సాధించారు. జూ న్ 1న హైద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల కు ఎంపికైయ్యారని తెలిపారు. విద్యార్థులను కరెస్పాండెంట్ శ్రావణ్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీజన్, స్వామి, సంతోష్, స్రవంతి, శ్రావణిలు అభినందించారు.

## ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి: తహసీల్దార్

**దస్తూరాబాద్-నవభూమి:** పజలకు అందుబాటులో ఉండి, కార్యాలయానికి వచ్చే వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహసీల్దార్‌బత్తుల విశ్వంబర్ అన్నారు. దస్తూరాబాద్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో సోమవారం కార్యాలయ అధికారులతో, సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్టిఫికెట్ల జారీలో జాప్యం ఉండవద్దని సూచించారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రేషన్ కార్డుల వెరిఫికేషన్లు ఎప్పటికప్పుడు చేయాలని అన్నారు. అంతకుముందు పలు గ్రామాల్లో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. లారీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని. వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలని నిర్వహకులను ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ యాదవ రావు, సీనియర్ అసిస్టెంట్ సంతోష్, ఆర్‌ఐ లు రచన, కార్యాలయ సిబ్బంది, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీపీపీ కొత్త యూనిట్‌కు రాజకీయ గ్రహణం



**మంచిర్యాల,-నవభూమి:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పెగడపల్లి వద్ద ఉన్న సింగ రేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ)లో కొత్త యూ నిట్ శంకుస్థానకు రాజకీయ గ్రహణం పట్టింది. కాం ట్రాక్టర్‌తో ఒప్పందం పూర్తయినా పనులు ప్రారంభిం చేందుకు మాత్రం నోచుకోవడంలేదు. దీనికి రాజకీయ అనిశ్చితే కారణమనే విమర్శలు ఉన్నాయి. సింగరేణి సంస్థ తొలిసారిగా 2016 జనవరిలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించింది. ఇందులో భాగంగా ఎస్టీపీపీలో తొలు త 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని సాధించడం ల క్ష్యంగా పెట్టుకోగా, అనతికాలంలోనే మరో 600 యూ నిట్లను విస్తరించి మొత్తం 1200 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని సాధిస్తోంది. సంస్థ ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ నుంచి తన సొంత అవసరాలకు 150 మెగావాట్లు వినియోగించుకుంటుండగా, మిగితా 1050 మెగావాట్ల వి ద్యుత్‌ను జెన్‌కో ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విక్రయిస్తోంది.అందుబాటులో వనరులు...విద్యుత్ ఉత్పత్తిని సాధించడం కోసం ప్రధానంగా అవసరమైన బొగ్గు, నీరు అందుబాటులో ఉండడంతో ఎస్టీపీపీని ఏర్పాటు చేయగా, సుమారుగా రెండు వేల ఎకరాల భూములను సంస్థ రైతుల నుంచిసేకరించిం ది. 2015 సంత్సరాంతంలో విద్యుత్ ఉత్పత్తిని సాధించాలనే లక్ష్యంతో 2011లో కాంట్రాక్టు అవార్డు చేయడం తో పాటు 2012 సంవత్సరంలో అభివృద్ధి పనులను సంస్థ ప్రారంభించింది. రూ.7,573 కోట్ల అంచనా వ్య యంతో (రెండు యూనిట్లు) 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ పనులు పూర్తి చేయగా మరో రూ.6,700 కోట్ల అంచనా వ్యయంతో మూడో యూనిట్ 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ ప్లాంట్ ఏర్పాటు చేసే లక్ష్యంతో త్వరలో పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది.గోదావరి నీరు తరలింపు మొట్ట మొదటిసారిగా విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేపట్టిన పెగడపల్లి సింగరేణి పవర్ ప్రాజెక్టుకు అవసరమైన మూడు టీఎంసీల నీటిని గోదావరి, ప్రాణహిత నదుల నుంచి తరలిస్తూ విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. గో దావరి నది నుంచిషెట్‌పల్లి, గంగిపల్లి, ఎల్కంటి, పెగ డపల్లి శివారుల మీదుగా ప్లాంట్ ఆవరణలో నిర్మించిన రిజర్వాయర్ వరకు పైప్‌లైన్ ఏర్పాటు చేసి నీటిని తరలిస్తున్నారు. మిగితా 2 టీఎంసీల నీటిని కోటపల్లి మం డలం దేవులవాడ శివారు ప్రాణహిత నది నుంచి తరలించడం కోసం ఏర్పాట్లు చేశారు. విద్యుత్ ఉత్పత్తికి అ వసరమై బొగ్గును శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్టు నుంచి త రలించేందుకు సంస్థ ప్రత్యేక రైలుమార్గాన్ని కూడా ఏ ర్పాటు చేసింది.ఇప్పటికే పూర్తయిన టెండర్ ప్రక్రియ ఎస్టీపీపీలో మూడో యూనిట్ ఏర్పాటుకు ఇప్పటికే టెండర్ ప్రక్రియ కూడా పూర్తికాగా, త్వరలో పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేర కు యాజమాన్యం హైద్రాబాద్‌లోని బీహెచ్‌ఈఎల్ సం స్థతో మూడు నెలల క్రితం ఒప్పందం చేసుకుంది. గత ఫిబ్రవరిలోనే ఈ కాంట్రాక్ట్‌ను బీహెచ్‌ఈఎల్ దక్కించు కోగా, అగ్రిమెంట్ పూర్తయిన నాటి నుంచి నాలుగేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేయాల్సి ఉంది. అందుకు భిన్నంగా 40 నెలల్లోనే ప్లాంట్‌ను అందుబాటులోకి తేవాలని యాజ మాన్యం సన్నాహాలు చేస్తోంది.శంకుస్థాపనలో తీవ్ర జాప్యం ఎస్టీపీపీలో ఏర్పాటు చేయదలిచిన మూడో యూని ట్ విద్యుత్ ఉత్పత్తి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క చేతులమీదుగా శంకుస్థాపన చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు పనులకు శంకుస్థాపన చేయ నున్నట్లు 2024 మార్చి 12న హైద్రాబాద్‌లో భట్టి ప్రక టించారు కూడా. స్థానికంగా నెలకొన్న రాజకీయ అని శ్చితి కారణంగా డిప్యూటీ సీఎంతో కాకుండా నేరుగా ముఖ్యమంత్రితోనే శంకుస్థాపన చేయించాలనే ఆలోచ నలు చేస్తున్నట్లు సమాచారం. భట్టి విక్రమార్కకు మం చిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు సన్నిహితుడు కావ డం, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేకానందకు ప్రేంసా గర్‌రావుతో మంత్రి పదవి విషయంలో అభిప్రాయ బే ధాలు ఉండడంతో ఇద్దరూ కొంతకాలంగా ఎడముఖం పెడముఖంగా ఉంటున్నారు. మంత్రుల పర్యటన సం దర్భంగానూ ఒకరి నియోజక వర్గంలో మరొకరు అడు గు పెట్టడంలేదు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా మూడో యూనిట్ శంకుస్థాపన చేయిస్తే... భవిష్యత్తులో ఎస్టీపీపీలో ప్రేంసాగర్‌రావు ఉనికిని చా టుకునే అవకాశాలు ఉండడంతో నేరుగా సీఎంతోనే శంకుస్థాపన చేయించాలనే ఉద్దేశ్యంతో వివేకానంద ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఎస్టీపీపీ మూడో యూ నిట్ శంకుస్థాపనలో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు ప్ర చారం జరుగుతోంది. ఇదిలా ఉండగా ఎస్టీపీపీలో కొత్త యూనిట్‌ను విస్తరిస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కలుగనున్నాయి. మూడో యూనిట్‌కు అవ సరమైన మరో 1200 మందికి కొత్త ఉద్యోగాలు లభిం చనున్నాయి.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం



**దహెగాం, -నవభూమి:** రైతులు అధైర్య పడొద్దని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని డీసీవో రాథోడ్ బిక్కు రైతులకు భరోసా ఇచ్చారు. దహెగం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీవో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఒక్క రూపాయి నష్టం జరగకుండా చూస్తామన్నారు. రైతులకు సరిపడా టార్పాలీన్లు అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం తడిసి పోకుండా జాగ్రత్త పడాలని రైతులకు సూచించారు. ఆయన వెంట ఏఆర్ శామ్యూల్, పీఏసీఎస్ కార్యదర్శి నారాయణ, ఏఈవోలు వంశీ, పీపీసీ ఇన్‌చార్జి జీవన్ తదితరులు ఉన్నారు. మండలంలోని ఎల్కపల్లి, ఎల్లూరు, గొంట్లపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఏపీఎం కోనయ్య, ఏఈఓ శ్రీవిద్య ఉన్నారు.రైతులు ధాన్యాన్ని తీసుకురావద్దు మరో మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిగా బంద్ చేయాలని, రైతులు ధాన్యానిన తీసుకురావద్దని తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. గురువారం మండలంలోని టోంకిని, పారిగాం, లోనవెల్లి, సిర్పూర్(టి) కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ధాన్యంను తీసుకురావద్దన్నారు. తదుపరి ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలను తెరవద్దన్నారు. ఏవో గిరీష్‌కుమార్, ఏపీఎం దుర్గయ్య, ఏఈవోలు నేహోతబసుం, రవికుమార్, రెవెన్యూ సిబ్బంది గోపాల్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిపై చర్చకు సిద్ధం

**మంచిర్యాల -నవభూమి:** మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధమని , సమయం, స్థలం చెప్పాలని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుకు మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు సవాల్ విసిరారు. సోమవారం మంచిర్యాలలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అభివృద్ధితోపాటు, అవినీతి అక్రమాలు, రౌడీయిజం, అక్రమ కేసుల, పైనా చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అవినీతి, అబద్ధాలు అంటేనే ఎమ్మెల్యే పీఎస్‌ఆర్ అని ఆరోపించారు. మంచిర్యాల అంతర్గాం వంతెన విషయంలో ఎమ్మెల్యే రోజుకో రకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.వైకుంఠధామం నిర్మాణానికి నాలుగున్నర కోట్లు మంజూరు కాగా 12 కోట్లతో నిర్మిస్తామని మాయమాటలు చెపుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలను కూలుస్తు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. 20 ఏళ్లలో తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని అందుకు సంబంధించిన వివరాలను దివాకర్‌రావు వెల్లడించారు .



# వానాకాలం సాగుకు సన్నద్ధం



**చింతలమానేపల్లి, -నవభూమి:** జిల్లాలో వానాకాలం సాగు కోసం రైతులు సన్నద్ధం అవుతున్నారు. విత్తనాలు, ఎరువులు సమకూర్చుకుంటూనే పంటలు వేసేందుకు దుక్కులను సిద్ధం చేసుకుంటున్నారు. నల్లమట్టి వేయడంతో పాటు జూన్ ఆరంభంలో వర్షాలు పడగానే విత్తనాలు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లాలో పత్తి, వరి, సోయా, కంది, మొక్కజొన్న పంటలతో పాటు ఆరుతడి పంటలు వేసేందుకు విత్తనాలు సమకూర్చుకుంటున్నారు. యాసంగి సాగు ముగియడంతో రైతులంతా వానాకాలం పంటల సాగుపైనే దృష్టి పెట్టి భూములను చదును చేస్తున్నారు. పశువుల ఎరువులను, నల్లమట్టిని వేసి పంటలకు అనువుగా తయారు చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తున్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తుండగా అధికారులు మాత్రం తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. నాసిరకం విత్తనాలు అమ్మకుండా చూడడంతో పాటు, గుర్తింపుపొందిన విత్తనాలు కొనుగోలు చేసేలా రైతులకు రశీదులు ఇవ్వాలని డీలర్లకు ఆదేశాలు ఇస్తున్నారు. ఇప్పటికే పలు మండలాల్లోని పోలీస్‌స్టేషన్ల పరిధిలో విత్తన, ఎరువుల డీలర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చూడాలని ఆదేశించారు. సాగు అంచనా 4,45,049 ఎకరాలు..జిల్లాలోని 15 మండలాల పరిధిలో 4,45,049 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో అధిక శాతం మంది పత్తినే సాగుచేయనున్నట్లు భావిస్తున్నారు. ఈ మేరకు 6.70 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అవసరమని ప్రభుత్వానికి నివేదికలు పంపారు. జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం కంటే పెరిగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు లెక్కలు వేశారు. పత్తి 3,35,363 ఎకరాలు, వరి 56,861 ఎకరాలు, కంది 30,430 ఎకరాలు, మొక్కజొన్న 1000 ఎకరాలు, జొన్న, పెసరా, మినుములు, సోయాబీన్, మిరప, వేరుశనగ, ఆముదాలు, నువ్వులు 21,395 ఎకరాల్లో సాగయ్యే అవకాశం ఉన్నదని అధికారులు అంచనాలు రూపొందించారు. వీటికి అవసరమైన యూరియా 60,081 మెట్రిక్ టన్నులు, డీఏపీ 40,054 మెట్రిక్ టన్నులు, ఎంవోపీ(మ్యూరియేట్ ఆఫ్ పొటాషియం) 10,013 మెట్రిక్ టన్నులు, ఎస్-ఎస్‌సీ 20,027 మెట్రిక్ టన్నులు, జిల్లాకు కావాల్సిన ఇతర ఎరువులు అందుబాటులో ఉంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. విత్తనాలు కొనుగోలు చేస్తున్న రైతులు..రైతులు పత్తి, వరి, ఇతర వివిధ రకాల పంటల సాగు కోసం అవసరమైన విత్తన ప్యాకెట్లు కొనుగోలు చేస్తున్నారు. విత్తనాలకు ఎలాంటి ఇబ్బందిలేకండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వరికి సంబంధించి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సరఫరా చేస్తున్నారు. పత్తి, మొక్కజొన్న, ఇతర విత్తనాలు మాత్రం ప్రైవేటు డీలర్ల వద్ద కొనుగోలు చేసే అవకాశం ఉన్నది. ఇప్పటికే పలు షాపుల్లో విత్తనాలను డీలర్లు అందుబాటులో ఉంచారు. వానా కాలం పంటలకు సమయం దగ్గర పడుతుండడంతో వ్యవసాయశాఖ తరుపున ఆయా మండలాల పరిధిలో విత్తనాల అమ్మకాలపై దృష్టి పెట్టారు. నాసిరకం విత్తనాలు అమ్మకుండా తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. రశీదులు తీసుకోవాలంటున్న అధికారులు..విత్తనాల కొనుగోలుకు సంబంధించిన రశీదులను రైతులు తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. విత్తనాలు వేయడం వల్ల పంటలు దెబ్బతింటే రశీదులను బట్టి పరిహారం పొందే అవకాశం ఉంటుందని వారు సూచిస్తున్నారు. వీటిపై అధికారులు తనిఖీలు కొనసాగించడంతో పాటు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి మరిన్ని తనిఖీలు చేసేందుకు అధికారులు సిద్ధం అవుతున్నారు. జూన్‌లో వర్షాలు కురిసిన వెంటనే రైతులు విత్తనాలు విత్తేందుకు సిద్ధం అవుతున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## అవినీతి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అవసరం




**నస్పూర్, -నవభూమి:** సమాజంలో నెలకొన్న అవినీతి నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం, సహకారం ఎంతో ముఖ్యమని ఏసీబీ డైరెక్టర్ డాక్టర్ తరుణ్ జోషి అన్నారు. నస్పూర్ పట్టణంలోని సీసీసీ టౌన్‌షిప్‌లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీఎస్పీ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి రైలు మార్గం ద్వారా ఇక్కడకు చేరుకున్న తరుణ్ జోషికి ఏసీబీ, పోలీస్ అధికారులు ఘన స్వాగ తం పలికారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన డీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తరుణ్ జోషి మాట్లాడారు. మంచిర్యాల, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల కేసుల కు సంబంధించి ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చునన్నారు. నిరంతరం అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఇది వరకు ఆదిలాబాద్‌లో కార్యాలయం ఉన్నందున ఇక్కడి నుంచి వచ్చే ఫిర్యాదు దారులు ఇబ్బందులు పడ్డారని, అంతేగాకుండా కేసుల పరిశోధనలో అధికా రులు కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. మంచిర్యాల, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలకు కలిపి ఇక్కడ కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు. ఎవరైన లంచం అడిగితే వారిపై వెంటనే ఫిర్యాదు చేయవచ్చునని తరుణ్ జోషి సూచించారు. 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్‌చేసి ఫిర్యాదు చేసే సౌకర్యం ఉంద న్నారు. దీంతో పాటు వెబ్ సైట్‌లో కూడా ఫిర్యాదు చేసే వెసులుబాటు కల్పించామన్నారు. బాధితులు కాల్ చేసిన వెంటనే రికార్డు చేసుకొని కేసును పరిశీలి స్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రాదేశ్యాం మురళి, రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ భాస్కర్, శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, కరీంనగర్ ఏసీబీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జ్యోతి, మంచిర్యాల, కరీంనగర్ డీఎస్పీలు విజయ్‌కుమార్, రమణమూర్తి, సీఐలు కిరణ్‌కుమార్, క్రిష్ణకుమార్, ఏసీబీ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీల్లో చెన్నూరు శర్వాణి విద్యార్థుల ప్రతిభ



**చెన్నూర్:-నవభూమి:** మంచిర్యాలలో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌లో చెన్నూరు శర్వాణి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఓరల్ ఛాంపియన్ చిప్ సాధించారని కరస్పాండెంట్ మేడ శ్రవణ్ రెడ్డి తెలిపారు. 300 మీటర్ల పరుగు పందెంలో పి. శశాంక్ మొదటి స్థానం, లాంగ్ జంప్ లో 2వ స్థానం, 60 మీటర్ల పరుగు పందెంలో పి.హరికృష్ణ మొదటి స్థానం, లాంగ్ జంప్ లో మొదటి స్థానం సాధించారని వెల్లడించారు. 300 మీటర్ల పరుగు పందెంలో టి.అశ్విని మొదటి స్థానం, 60 మీటర్ల పరువు పందెంలో మొదటి స్థానం, లాంగ్ జంప్‌లో డి.మనీషా మొదటి స్థానం, 300 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానం, 60 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానం సాధించిందని వివరించారు. పి.అశ్వంత్ జావిలైన్ త్రో 10 సంవత్సరాల విభాగంలో మొదటి స్థానం, జావిలైన్ త్రో 13 సంవత్సరాల విభాగంలో ఎన్.రాంచరణ్ మొదటి స్థానం సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను , కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు.

# కేసీఆర్ హయాంలోనే సిర్పూర్ అభివృద్ధి

**కుమ్రం -నవభూమి:** కేసీఆర్ పదేళ్ల పాలనలో సిర్పూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, రైతులకు ఎంతో మేలు జరిగిందని, అటవీ అధికారుల వేధింపులు ఉండేవి కావని సిర్పూర్ మాజీ ఎమ్మె ల్యే కోనేరు కోనప్ప అన్నారు. ఆదివారం చింతలమానేపల్లి మండ లం డబ్బా గ్రామంలో చింతలమానేపల్లి, కౌటాల, బెజ్జూర్, పెంచికల్ పేట్ మండలాల్లోని తన అనుచరులతో కలిసి బీఎస్పీ నేత ప్రస న్న హరికృష్ణతో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్‌ల సహకారంతోనే సిర్పూర్ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించానన్నారు. కాంగ్రెస్ పాలనలో ధాన్యాన్ని కొనే నాథుడు లే క రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. కేసీఆర్ పాలనలో రైతుల కు పోడు పట్టాలు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అటవీ అధికారుల వేధింపులు రైతులపై ఎక్కువయ్యాయ ని, దిందా గ్రామంలో రైతులు సాగుచేసుకుంటున్న 300 ఎకరాలను అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారని చెప్పుకొచ్చారు. పెంచికల్‌పేట్ మండలం జైహింద్‌పూర్‌లో అటవీ అధికారుల వేధింపులు తాళలేక లచ్చన్న అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుబడి పోతుందన్నా రు. తాను కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి ఇంత వరకు ఏ ఒక్క కార్యక్రమంలో పాల్గొనలేదని, ఆ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉం టూ వస్తున్నానని, తనకు కాంగ్రెస్‌కు ఎలాంటి సంబంధంలేదని తెలిపారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి జరిగింది, అనేక పథకాలతో రైతులకు మేలు జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, గంగాపూర్, పాపన్‌పేట్, కో ర్సిని గ్రామాల్లో తాగునీటి కోసం బోర్లు కూడా వేయనివ్వడం లేదన్నారు. కేసీఆర్, కేటీఆర్‌లతో ఎలాంటి విబేధాలు లేవన్నారు. ని యోజకవర్గ అభివృద్ధి కోసం ఏ పార్టీ జెండానైనా పట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కమీషన్ల కోసమే పనిచేస్తున్నారని విమర్శించారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధి కోసం కృషి చేయకుండా కేలం కమీషన్ల కోసమే ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధిపై నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. సుమారు ఐదు నెలల క్రితం కౌటాల మండలం వీర్దండిలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్‌పై తిరుగబడ్డారు. కేసీఆర్ పాలనతో ప్రాణహితపై రూ. 75 కోట్లతో మంజూరైన వంతెన నిర్మాణాన్ని ఎందుకు రద్దు చేశారో ప్రజ లు ప్రశ్నించాలన్నారు. కాగా, ఆనాడు కోనేరు కోనప్పచేసిన ఆరోపణలపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను హైదరాబాద్‌కు పిలిపించి సమదాయించారు. కోనేరు కోనప్ప కోరుకున్న విధంగా అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇవ్వడంతో ఆయన శాంతించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా హామీలు నెరవేరుస్తారని ఇంతకాలం ఎదురుచూసిన కోనేరు కోనప్ప మరోసారి తిరుగుబాటపట్టారు. మళ్లీ బీఆర్ఎస్‌లో చేరుతారా అని విలేకరులు అడుగగా రాజకీయాల్లో ఏదైనా జరుగవచ్చుని, నియోజకవర్గ అభివృద్ధి కోసం తను ఏ పార్టీ జెండానైనా పట్టుకుంటానని బదులిచ్చారు.



## ప్రతి ఒక్క ఫిర్యాదును పరిష్కరించాలి : ఎస్పీ అఖిల్ మహాజన్



**ఎదులాపురం-నవభూమి** పోలీస్ స్టేషన్‌కు వచ్చే, పోలీస్ స్టేషన్‌కు కేటాయించిన ప్రతి ఒక్క ఫిర్యాదును కచ్చితంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందికి ఆదేశించారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి వివరించారు.సమస్యలను విన్న జిల్లా ఎస్పీ త్వరితగతిన పూర్తి చేసి పరిష్కరించాలని ఫోన్ ద్వారా సిబ్బందికి ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 40 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. మోసం జరిగిన వెంటనే సరైన దర్యాప్తును పూర్తి చేసి సంబంధిత వారిపై కేసులను నమోదు చేయాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే జిల్లా పోలీసుల పట్ల గౌరవం, నమ్మకం మరింత పెరుగు తుందని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల కూడా సమాన రీతిలో వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన వినతుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



**ఎదులాపురం-నవభూమి:** ప్రజలు అందించే వినతుల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి ఫిర్యాదుల విభాగంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు.కలెక్టర్మాట్లాడుతూ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ప్రజావాణి లో 128 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, పెన్షన్, తదితర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఉద్యమకారులు వినతిపత్రాన్ని ఉందించారు.కలెక్టర్‌ను కలిసిన వారిలో చాకటి కిరణ్, సామ నాగరెడ్డి, ఎల్టి సురేందర్ రెడ్డి, సయ్యద్ సుజాథ్ అలీ ఉన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ మోసం : బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

**నేరడిగొండ -నవభూమి:** ఎన్నికల్లో మోసపూరిత హామీలతో ఆటో డ్రైవర్లను కాంగ్రెస్ మోసం చేసిందని జాదవ్ అనిల్ విమర్శించారు. ఈనెల 27న హైదరాబాదులోని ఇందిరా పార్క్‌లో జరుగనున్న ఆటో ఆకలికేకలు మహా సభ పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టం తప్ప పూట గడవని కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో ఓట్లు దండుకుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఇచ్చోడ : మండలంలో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోఆకస్మికంగా పర్యటించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపు నీటిని తక్షణమే తొలగించి తాత్కాలిక మొరం రోడ్డును పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పలు కాలనీలకు వెళ్లే దారుల వద్ద నిల్వ ఉన్న నీటిని పరిశీలించి ప్రజలకు అసౌకర్యంగా ఉన్న నీటిని తక్షణమే తొలగించాలన్నారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సాబీర్, రమేష్, మహేందర్ రెడ్డి, గణేష్ ఉన్నారు.

## వాంకిడిలో కిడ్స్ జోన్‌ను ప్రారంభించిన ఏఎస్పీ చిత్తరంజన్



**వాంకిడి -నవభూమి:** కుమరం భీం జిల్లా వాంకిడి పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ కిడ్స్ జోన్‌ను ఆసిఫాబాద్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచే ఆట పాటలు, వ్యాయామంతో జీవితాన్ని ఆరోగ్యకరంగా ఆనందంగా , ఆహ్లాదకరం ఉంచుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ లో నివసించే చిన్నారులు, బయటి విద్యార్థులు ఈ కిడ్స్ జోన్ ను పూర్తిస్థాయి లో ఉపయోగించుకోవాలన్నారు. ఆటలు ఆడుతూ,వ్యాయామం చేస్తూ, ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ లో పిల్లల కోసం కిడ్స్ జోన్ ను ఏర్పాటు చేయ డం అభినందనీయమన్నారు. వాంకిడి సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్ కెరమెరి ఎస్సై మధుకర్, వాంకిడి ఏఎస్సై పోశెట్టి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**నేరడి గొండ-నవభూమి:** మండలం కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు రూ. 2.50లక్షలు చెక్కులు అందించారు. లబ్ధిదారులు ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వైద్యానికి అవసరమయ్యే ఆర్థిక సహాయం కోసం పేద ప్రజలు తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, నాయకులు శ్రీధర్ రెడ్డి, డాక్టర్ స్వామి,పెంటన్న, రోహిదాస్, రాటోడ్ ప్రవీణ్,మహేందర్, రఫీ,భూషణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వారెవ్వా.. ఇదేమి చోద్యం.. నడిరోడ్డుపై విద్యుత్ స్తంభమా?

**తాంసి -నవభూమి:** ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని కప్పర్ల గ్రామ శివారులో నడిరోడ్డుపై విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు మధ్యలోనే ఏర్పాటు చేసిన స్తంభం కారణంగా రాత్రి సమయంలో ప్రమాదాలు సంభవిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. చీకటిలో స్తంభం స్పష్టంగా కనిపించక పోవడంతో వాహనాలకు ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు.ఇప్పటికే ప్రమాదాలు సంభవించాయని, ఇది ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత దృష్ట్యా వీలైనంత త్వరగా స్తంభాన్ని పక్కకు తరలించాలని వాహనదారులు కోరుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.



## పాఠశాలకు రంగులు వేస్తుండగా విద్యుదాఘాతం.. ఒకరికి తీవ్ర గాయాలు



**బజార్ హత్నూర్ -నవభూమి:** మండలంలో చందునాయక్ తండాలో విద్యుదాఘాతంతో ఒకరికి తీవ్రగాయాలు అయ్యాయి. తండాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రంగులు వేయడానికి ఉత్తరప్రదేశ్ మహారాజ్ గంజ్ జిల్లాకు చెందిన కూలీలు వచ్చారు. సోమవారం సోను కూలీ టేబుల్ పైకి ఎక్కి రంగులు వేస్తూండగా విద్యుత్ వైర్లు తగిలి కిందపడ్డాడు. దీంతో అతడి తలకు గాయాలు కావడంతో సహచర కూలీలు హుటాహుటినా బజార్ హత్నూర్ ప్రాథమిక ఆసుపత్రి కి తరలించారు. వైద్య ధికారి డాక్టర్ శిల్ప ప్రాథమిక చికిత్స అందించిమెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రం లోని రిమ్స్ కు తరలించారు.

## ఈసెట్ ఫలితాల్లో బెల్లంపల్లి విద్యార్థుల సత్తా

**నస్పూర్, -నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన టీజీ ఈసెట్ ఫలితాల్లో బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. రాష్ట్ర స్థాయిలో 1,3,4 ర్యాంకులు సాధించారు. మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో కుర్మ అక్షయ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు, పిప్పాల వర్షిత్ మూడు, నల్లకొండ మారుతి సాయి నాలుగో ర్యాంకు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్ తెలిపారు. అలాగే రోహిత్ ఏడు, అట్ల అంజన్న ఎనిమిది, ఎం.అనూష దారి 12, బొమ్మ అనిల్ 23 ర్యాంకులు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు లెక్చరర్లు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే మంచిర్యాల విద్యార్థి సంతోష్ తెలంగాణ స్టేట్ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ఏడో ర్యాంకు సాధించాడు. సంతోష్ హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా పూర్తి చేశాడు. సంతోష్‌ను కుటుంబీకులు, స్నేహితులు అభినందించారు.కోలిండియాలో ఉద్యోగం చేస్తా..మాది పెద్దపల్లి పట్టణం. ఈ సెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించినందుకు ఆనందంగా ఉంది. నా తల్లిదండ్రులు శారద, జనార్దన్, లెక్చరర్ల సహకారంతోనే ర్యాంకు సాధించాను. నా తండ్రి కారు డ్రైవరుగా పని చేస్తూ నన్ను చదివిస్తున్నాడు. ఈ ర్యాంకు సాధించినందుకు నా తండ్రి కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కింది అనుకుంటున్నా. పట్టుదలతో ముందుకెళ్తే ఎవరైనా ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారు. కోలిండియా లిమిటెడ్‌లో మైనింగ్ ఇంజినీర్‌గా ఉద్యోగం చేయడమే నా లక్ష్యం.నల్లకొండ మారుతి సాయి గేట్‌లోనూ ఫస్ట్ ర్యాంకు సాధిస్తా మాది పెద్దపల్లి జిల్లా రామగిరి మం డలం. ఈసెట్ ఫలితాల్లో మైనింగ్ విభాగంలో మొదటి ర్యాంకు సాధిం చినందుకు ఆనందంగా ఉంది. ఈ విజయం వెనక నా తల్లిదండ్రులు లావణ్య, అనిల్ కుమార్‌ల ప్రోత్సా హం ఎంతగానో ఉంది. కళాశాల లోని మైనింగ్ లెక్చరర్లు అందిం చిన ఉత్తమ శిక్షణ వల్ల నేను మొదటి ర్యాంకు సాధించా ను. జాతీయ స్థాయి గేట్‌లోనూ మొదటి ర్యాంకు సాధించడం నా లక్ష్యం. ఐఐటీలో మైనింగ్ ఇంజినీరింగ్‌లో ఉన్నత విద్యను కొనసాగిస్తా. అనం తరం సింగరేణి లేదా కోలిండియా లాంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో మైనిం గ్ ఇంజినీరింగ్‌లో చేరి భవిష్యత్తులో జనరల్ మేనేజర్ స్థాయి అధికారిగా ఎదగడమే నా లక్ష్యం. కుర్మ అక్షయ పీహెచ్‌డీలో ప్రవేశించడమే లక్ష్యం మాది హన్మకొండ జిల్లా ఉప్పల్ గ్రామం. ఈసెట్ ఫలితాల్లో మూడో ర్యాంకు సాధించినందుకు సంతోషంగా ఉంది. తల్లిదండ్రులు అరుణ-చంద్రమోహన్. కళాశాల అధ్యాపక బృందం ప్రోద్భలంతోనే ఈ ర్యాంకు సాధించాను. లెక్చరర్ల సహకారం, సలహాలు, పాఠ్యపరమైన శిక్షణ నాకు ఎంతగానో ఉపయోగ పడ్డాయి. గేట్ రాయడం ద్వారా ఐఐటీలో మైనింగ్ ఇంజినీరింగ్‌లో మెరిట్ సీటు సాధించి పీహెచ్‌డీలో ప్రవేశించడమే నా లక్ష్యం. ఎన్‌టీపీసీవంటి ప్రభుత్వ రంగ సంస్థలో మైనింగ్ ఇంజినీర్‌గా ఉద్యోగం సాధిస్తా.

